# భారత దేశం - ఆసక్తికర అంశాలు

- భారతదేశం తన చరిత్రలో (గత లక్ష సంవత్సరాల్లో ) ఏ దేశంపైనా దురాక్రమణకు పాల్పడలేదు.
- ప్రపంచంలో ఎన్నో సంస్కృతులు కేవలం అడవుల్లో సంచార జీవనానికే పరిమితమై ఉన్న ఐదు వేల సంవత్సరాల క్రితం, భారతీయులు సింధులోయలో హరప్పా నాగరికతకు శ్రీకారం చుట్టారు.
- ఇండియా అనే పేరు ఇండస్ నది నుంచి వచ్చింది. ఇండస్ నదీలోయ ప్రాంతాలు ముందుగా మనుషులకు స్థిర నివాస ప్రాంతాలుగా మారాయి. ఆర్యులు ఇండస్ నదిని సింధు నదిగా పిలిచారు.
- పర్షియా వలసవాదులు సింధుని 'హిందు'గా మార్చారు. సింధు, హిందు పదాల నుంచి 'హిందుస్థాన్' ఏర్పడింది. ఇక్కడ నివసించే ప్రజలను హిందువులుగా పేర్కొన్నారు.
- చదరంగం (చెస్) క్రీడను భారత దేశంలో కనుగొన్నారు. గణితంలో ఆల్జీబ్రా, ట్రిగ్నోమేట్రి, కాలిక్యులస్‌లు భారత దేశంలో పుట్టాయి.
- 'ప్లేస్ వాల్యూ సిస్టమ్', 'డిసిమల్ సిస్టమ్'(దశాంశ స్థానం)లను క్రీస్తు పూర్వం 100 సంత్సరంలోనే భారతీయులు అభివృద్ధి చేశారు.
- తంజావూరు(తమిళనాడు)లోని బృహదీశ్వరాలయం ప్రపంచంలోనే మొట్ట మొదటి శిలానిర్మిత (గ్రానైట్) దేవాలయం. ఈ దేవాలయ శిఖరం 80 టన్నుల ఏకైక (గ్రానైట్) శిలతో నిర్మించడం విశేషం. ఈ అద్భుత దేవాలయాన్ని రాజరాజ చోళుని కాలంలో కేవలం ఐదు సంవత్సరాలలో (క్రీ.శ. 1004 నుంచి 1009) నిర్మించారు.
- అతి ప్రాచీన సంస్కృతులు కలిగిన భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అలాగే ఏడో అతి పెద్ద దేశం.
- ఎంతో ప్రాచుర్యం పొందిన 'వైకుంఠపాళి' క్రీడను 13వ శతాబ్దంలో కవి, ముని అయిన జ్ఞాన్‌దేవ్ సృష్టించారు. ప్రారంభంలో ఈ ఆటను 'మోక్షపథ్' అని పిలిచేవారు. గడుల్లో ఉండే నిచ్చెన సుగుణానికి, పాము దుర్గుణానికి ప్రతీక. కాలక్రమంలో ఈ ఆట అనేక మార్పులకు లోనయ్యింది. మంచిని ఆచరించే వ్యక్తికి మోక్షం కలుగుతుందని, చెడును ఆచరించే వారికి పునర్జన్మ తప్పదన్నది ఈ ఆట స్ఫూర్తి.
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన క్రికెట్ మైదానం హిమాచల్ ప్రదేశ్‌లోని చెయిల్‌లో ఉంది. ఈ మైదానాన్ని 1893లో సముద్ర మట్టానికి 244 మీటర్ల ఎత్తులో ఒక కొండ శిఖరాన్ని చదును చేసి నిర్మించారు.
- ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో పోస్టాఫీసులు భారతదేశంలోనే ఉన్నాయి.

- ప్రపంచంలోనే అత్యధిక (14 లక్షల) ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థ భారత రైల్వేలు.
- ప్రపంచంలో మొట్టమొదటి విశ్వవిద్యాలయం నలందా విశ్వవిద్యాలయం క్రీస్తు పూర్వం 700లో భారత దేశంలోని తక్షశిలలో ఏర్పాటయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి 10,500 మంది విద్యార్థులు సుమారు 60 శాస్త్రాల్లో విద్యను అభ్యసించేవారు. నాల్గో శతాబ్దంలోనే ఏర్పాటైన ఈ విశ్వ విద్యాలయం ప్రాచీన భారత దేశం విద్యా రంగంలో సలిపిన అపార కృషిని తెలుపుతోంది.
- ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది భారత దేశమే. 2500 సంవత్సరాల క్రితమే వైద్య పితామహుడిగా పేరొందిన చరకుడు ఆయుర్వేదానికి ఆద్యుడు.ఇతడు చరక సంహిత రాశాడు
- బ్రిటిష్ పాలనలోకి రాకపూర్వం 17వ శతాబ్దం ముందు వరకు ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాల్లో భారత దేశం ఒకటి. భారత దేశ సంపద గురించి విని ఆకర్షితుడైన క్రిస్టఫర్ కొలంబస్ భారత్‌కు నౌకా మార్గం కనుగొనేందుకు ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలోనే ఆయన పొరపాటున అమెరికాను కనుగొన్నాడు.
- 6500 సంవత్సరాల క్రితం నౌకాయానం (నావిగేషన్) ఒక కళగా సింధు నదిలో ప్రారంభమయ్యింది. నావిగేషన్ అనే పదం 'నవగథీ' అనే సంస్కృత పదం నుంచి పుట్టింది. అలాగే నేవీ అనే పదం కూడా 'నౌ' అనే సంస్కృత పదం నుంచి వచ్చింది.
- భూమి సూర్యుని చుట్టూ తిరిగే సమయాన్ని కచ్చితంగా లెక్కకట్టిన మొదటి వ్యక్తి భారతదేశానికి చెందిన భాస్కరాచార్యుడు. బ్రిటిష్ శాస్త్రవేత్త అయిన విలియం మార్షల్ స్మార్ట్ కంటే ముందు భాస్కరాచార్యుడు భూమి సూర్యుని చుట్టూ తిరిగే కాలాన్ని 365.258756484 రోజులుగా లెక్క కట్టడం విశేషం.
- భారత గణిత శాస్త్రవేత్త అయిన బుధయాన 'పై' విలువను లెక్కించి వివరించాడు. ఇప్పుడు చెబుతున్న పైథాగరస్ సిద్ధాంత భావనను ఆయన ఆరో శతాబ్దంలోనే వివరించడం విశేషం.
- 11వ శతాబ్దంలోనే భారత గణిత వేత్త శ్రీధరాచార్యుడు వర్గ సమీకరణాలను (క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్) వినియోగించాడు.
- 1896 వరకు ప్రపంచంలో వజ్రాలు కేవలం భారత దేశంలోనే లభించేవి. ( ఆధారం: జిమోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అమెరికా)
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన బ్రిడ్జి 'బైలీ బ్రిడ్జి'. లడఖ్ లోయ ప్రాంతంలో హిమాలయ పర్వతాల్లోని ద్రాస్, సురు నదుల మధ్య ఈ బ్రిడ్జి ఉంది. దీన్ని 1982లో భారత సైన్యం నిర్మించింది.

- సుశ్రుతుడు శస్త్ర వైద్య పితామహుడిగా పేరొందారు. 2600 సంవత్సరాల క్రితమే సుశ్రుతుడు అత్యంత క్లిష్టమైన (కాటరాక్ట్, కృత్రిమ కాళ్లు, సిజేరియన్, విరిగిన ఎముకలు, మూత్రాశయంలో రాళ్లు, ప్లాస్టిక్ సర్జరీ వంటి) శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించాడు.
- శస్త్ర చికిత్సలో రోగికి బాధ తెలియకుండా ఉండేందుకు ఇచ్చే అనిస్థీషియా (మత్తు మందు) వినియోగం ప్రాచీన భారతీయ వైద్యానికి సుపరిచతం కావడం విశేషం. ప్రాచీన భారతీయ వైద్య గ్రంధాల్లో శరీర నిర్మాణ శాస్త్రం, శరీర ధర్మ శాస్త్రం, పిండోత్పత్తి, జీర్ణక్రియ, జీవక్రియ, జన్యు శాస్త్రం, హేతువాదం మొదలైన శాస్త్రీయ అంశాలపై పూర్తి వివరాలు పొందుపరిచారు.
- భారత దేశం ప్రస్తుతం 90 పై చిలుకు దేశాలకు సాఫ్ట్‌వేర్ ఎగుమతి చేస్తోంది.
- భారత దేశంలో పుట్టిన హిందు, బౌద్ధ, జైన, సిక్కు మతాలను ప్రపంచంలోని 25 శాతం మంది ప్రజలు ఆచరిస్తున్నారు.
- భారత దేశంలో క్రీస్తు పూర్వం 600లో జైన మతం, క్రీస్తు పూర్వం 500లో బౌద్ధ మతం పుట్టాయి.
- ప్రపంచంలోనే రెండో అతి పెద్ద మతమైన ఇస్లాం, భారత దేశంలో కూడా రెండో అతి పెద్ద మతంగా ఉంది.
- భారత దేశంలో నిత్యం ప్రార్థనలు జరిగే మసీదులు 3 లక్షలకు పైగా ఉన్నాయి. ముస్లిం దేశాల్లో కూడా ఇంత పెద్ద సంఖ్యలో మసీదులు లేవు.
- మార్షియల్ ఆర్ట్స్ (రణ విద్యలు) భారత దేశంలోనే పుట్టాయి. తర్వాత బౌద్ధ ప్రచారకులు వీటిని ఆసియా అంతటా వ్యాప్తి చేశారు.

## భారత్ రికార్డులు: వాణిజ్యం పరిశ్రమలు

- అత్యధిక టీ ఎగుమతి చేసే దేశం (ఏడాదికి 23,00,000 మిలియన్ టన్నులు)
- ప్రపంచంలో సైకిళ్లను అత్యధికంగా తయారు చేసే దేశం(హీరో సైకిళ్లు)
- కోత వజ్రాల (కట్ డైమండ్స్) ఎగుమతిలో మొదటి స్థానం (ప్రపంచంలోని కట్ డైమండ్స్‌లో 68 శాతం భారత్ నుంచే సరఫరా అవుతాయి)
- చిత్ర నిర్మాణంలో మొదటి స్థానం (అత్యధిక సినిమాలు నిర్మించే దేశం)
- ప్రపంచంలో అత్యధిక వాటాదారులు కలిగిన సంస్థ రిలయన్స్ గ్రూప్ కంపెనీలు
- ప్రపంచంలో అత్యధిక టీ ఉత్పత్తి చేసే కంపెనీ బ్రూక్ బాండ్ లిప్టన్ ఇండియా లిమిటెడ్
- ప్రపంచంలో అత్యధిక శాఖలు కలిగిన బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(14000 శాఖలు)

✔ 1989–90లో 85 లక్షల టన్నుల చక్కెరను ఉత్పత్తి చేసి ప్రపంచంలోనే అత్యధిక చక్కెర ఉత్పత్తి చేసిన దేశంగా రికార్డు నమోదు చేసింది.

## వ్యవసాయం/సహజ వనరులు:

✔ అత్యధికంగా చిరు ధాన్యాలు (సజ్జలు,జొన్నలు) ఉత్పత్తి చేసే దేశం

✔ అత్యధిక టీ పొడిని ఉత్పత్తి చేసే దేశం

✔ 56 మిలియన్ హెక్టార్లతో అత్యధిక సాగునీటి సదుపాయం కలిగిన దేశం

✔ పశు సంపదలో ముందున్న దేశం

✔ యాలకుల ఉత్పత్తిలో ముందున్న దేశం

✔ మసాల దినుసుల ఎగుమతిలో ముందున్న దేశం

✔ ప్రపంచంలో పసుపును అత్యధికంగా పండించే దేశం (76 శాతం)

✔ ప్రపంచంలో అల్లం అత్యధికంగా పండించే దేశం (64 శాతం)

✔ ప్రపంచంలో చెరుకును అత్యధికంగా పండించే దేశం

✔ ప్రపంచంలో పప్పు దినుసులను అత్యధికంగా పండించే దేశం

✔ ప్రపంచంలో హెక్టారుకు 46,797 కిలోల బంగాళ దుంపల అత్యధిక దిగుబడిని సాధించిన దేశం

✔ ప్రపంచంలో హెక్టారుకు 17,862 కిలోల బియ్యం అత్యధిక దిగుబడిని సాధించిన దేశం

✔ ప్రపంచంలో హెక్టారుకు 22 టన్నుల అత్యధిక ద్రాక్షను పండ్ల దిగుబడిని సాధించిన దేశం

✔ ప్రపంచంలో పాల ఉత్పిత్తిలో ముందున్న దేశం

✔ ప్రపంచంలో మామిడి పండ్ల ఉత్పత్తిలోముందున్న దేశం

## భవనాలు/రోడ్లు/వంతెనలు:

✔ లెహ్ మనాలి సెక్టారులోని ఖర్దుంగ్లా రోడ్డు ప్రపంచంలో అతి ఎత్తైన రోడ్డు. ఇది సముద్ర మట్టానికి 5602 మీటర్ల ఎత్తులో ఉంది.

✔ లెహ్‌లోని ఆల్ ఇండియా రేడియో కేంద్రం ప్రపంచంలోనే అతి ఎత్తైన రేడియో ప్రసార కేంద్రం.

✔ భారత దేశంలో అత్యంత ఎత్తైన గోపురం కుతుబ్ మినార్

✔ ప్రపంచంలో నదిపై నిర్మించిన అతి పొడవైన వంతెన పాట్నలో గంగా నదిపై నిర్మించిన మహాత్మా గాంధి సేతు.

✔ పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ రైల్వే ప్లాట్ ఫారమ్ (833 మీటర్లు) ప్రపంచంలో అతి పొడవైన రైల్వే ప్లాట్‌ఫారమ్.

- కోల్‌కతాలోని ఫరాక్కా బ్యారేజ్ ప్రపంచంలోనే అతి పెద్ద నదీ బ్యారేజ్.
- ప్రపంచంలోనే అతి పెద్ద స్టేడియం కోల్‌కతాలోని యువ భారతీ స్టేడియం.
- ప్రపంచంలో మొట్ట మొదటి 'హాస్పిటల్ ఆన్ ద వీల్స్' జీవన్ రేఖ (లైఫ్ లైన్) ఎక్స్‌ప్రెస్ రైలు.

**ఇతరాలు:**

- ప్రపంచంలో అతి పెద్ద డెల్టా గంగా,బ్రహ్మపుత్ర డెల్టా (సుందర్‌బన్స్)
- ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఢిల్లీ) ప్రపంచంలోనే అతి పెద్ద ఓపెన్ యూనివర్సిటీ.
- ప్రపంచంలో అత్యధిక ఇనుప ఖనిజం నిల్వలు (సుమారు నాలుగింట ఒక వంతు నిల్వలు) కలిగిన దేశం భారత్.
- ప్రపంచంలో అత్యధిక మైకా నిల్వలు కలిగిన దేశం భారత్.
- కోల్‌కతాలోని సౌత్ పాయింట్ స్కూల్ ప్రపంచంలోనే అతి విశాలమైన పాఠశాల.
- ప్రపంచంలోనే అతి ఎత్తైన పోస్టాఫీసు (సముద్ర మట్టానికి 15,000 అడగులు ఎత్తు) హిమాచల్ ప్రదేశ్‌లోని స్పిటీ వ్యాలీలో ఉంది.